# ఎస్ఐ ముత్యం రాజేందర్ చాకచక్యం

## రాయపర్తిలో 20కిలోల గంజాయి పట్టివేత

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ రాయపర్తి రాయపర్తి, మార్చి 28:**

మండల కేంద్రంలో పోలీసులు శనివారం భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాయపర్తి ఎస్ఐ ముత్యం రాజేందర్ తన సిబ్బందితో కలిసి పక్కా సమాచారంతో నిర్వహించిన తనిఖీల్లో ఈ అక్రమ రవాణా గుట్టు రట్టయింది ?ఒడిశా రాష్ట్రం నుండి వరంగల్ మీదుగా కారులో గంజాయిని తరలిస్తున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన ఎస్ఐ ముత్యం రాజేందర్, రాయపర్తి మండలం పరిధిలోని హెచ్.పి. పెట్రోల్ బంక్ సమీపంలో నిఘా పెట్టారు. అనుమానాస్పదంగా వచ్చిన కారును ఆపి తనిఖీ చేయగా, అందులో పొట్లాల రూపంలో దాచి ఉంచిన 20 కేజీల గంజాయి బయటపడింది ?ఈ కేసులో పోలీసులు ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లాకు



చెందిన వారుగా గుర్తించారు.
విక్రమ్ మండల్, గౌతమ్ మండల్
బిప్రోజిత్ మండల్
ఎస్ఐ ముత్యం రాజేందర్ మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమయ స్ఫూర్తితో వ్యవహరించి గంజాయి ముఠాను పట్టుకున్న ఎస్ఐ మరియు పోలీసు బృందాన్ని ఉన్నతాధికారులు అభినందించారు.



# కాంగ్రెస్ నాయకులకు ఘన సన్మానం

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీలో ఇటీవల పదవులు పొందిన నాయకులకు పెబ్బేరు మునిసిపల్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి శనివారం తన నివాసంలో ఘన సన్మానం చేశారు. ఖిల్లా ఘనపురం గణపురం మండలానికి చెందిన సాయి చరణ్ రెడ్డికి జిల్లా ఉపాధ్యక్ష పదవి, వనపర్తికి చెందిన మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి దక్కడంతోపాటు పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మునిసిపల్ వైస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మండలానికి చెందిన యాపర్ల రామ్ రెడ్డి లకు వారు శాలువాలు కప్పి ఘనసత్కారం చేశారు.

## అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య

**నాచారం,మార్చి 28 (నేటి ఫోకస్ న్యూస్)**



ఆశా వర్కర్ల 'చలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి చేపడుతున్న అక్రమ నిర్బంధాలు ప్రజాస్వామ్యాన్ని అణచివేయడమేనని బిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య తీవ్రంగా మండిపడ్డారు. ఉద్యమాలపై దాడి చేసి కార్మికుల గొంతు నులిమే ప్రయత్నం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్‌ను అక్రమంగా అరెస్టు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నేతలు, ఆశా వర్కర్లను అదుపులోకి తీసుకోవడం నిరంకుశ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. కొన్ని జిల్లాల్లో ఎక్కడికక్కడ ఆశా వర్కర్లను అరెస్టు చేయడం ద్వారా భయభ్రాంతులకు గురిచేయాలనే ప్రయత్నం జరుగుతోందన్నారు. అక్రమ నిర్బంధాలు, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని స్పష్టం చేస్తూ, 'చలో అసెంబ్లీ' ముట్టడిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపలేరని హెచ్చరించారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేదంటే పోరాటం మరింత ఉధృతమవుతుందని వేముల మారయ్య స్పష్టం చేశారు.

# అనుమతి లేని ఆసుపత్రులను నిర్వహిస్తే కఠిన చర్యలు

## - డీఎంహెచ్ఓ రవిరాథోడ్ హెచ్చరిక

**పెద్దవంగర నేటి ఫోకస్మీస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు మార్చి 28**

మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతులు లేని ఆసుపత్రులు నిర్వహించబడుతున్నారని వచ్చిన ఆరోపణలపై శనివారం డీఎంహెచ్ఓ రవి రాథోడ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇటీవల ఏర్పాటు చేసిన వారాహి హాస్పిటల్ ను పరిశీలించిన డీఎంహెచ్ఓ ఆసుపత్రి నిర్వాహకుల నుండి వివరాలు తెలుసుకున్నారు.

దవాఖాన ప్రారంభానికి మంచి రోజులు చూసి ఆసుపత్రి ప్రారంభించామని, వైద్య సేవలు అర్హత కలిగిన డాక్టర్ల పర్యవేక్షణలో అందిస్తామని నిర్వాహకులు వివరణ ఇచ్చారు. అయితే సర్టిఫైడ్ డాక్టర్ రావడానికి ఆలస్యం అవుతుందని విన్నవించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ రవిరాథోడ్ మాట్లాడుతూ .. జిల్లాలో ఎక్కడైనా అనుమతులు లేకుండా ఆసుపత్రులు నడపకూడదని స్పష్టం చేశారు. ఆర్ఎంపీ వైద్యులు ఆసుపత్రుల పేరుతో వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం



ఆడకూడదని హెచ్చరించారు. అన్ని ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని,అర్హతలేని వ్యక్తులు వైద్య సేవలు అందించకూడదనీ ప్రభుత్వ గుర్తింపు పొందిన వైద్యులే చికిత్సలు అందించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ ప్రసాద్, ఇన్చార్జ్ వైద్యురాలు నందనదేవి, పల్లె దవాఖాన వైద్యుడు మహిపాల్, ఏఎన్ఎం హరిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాయపూడి ఆశలత పుట్టినరోజు వేడుకలు

**తొర్రూర్ టౌన్ (నేటి ఫోకస్ న్యూస్) మార్చి 28:**




ప్రముఖ క్రికెట్ ప్లేయర్ రాయపూడి నాగేంద్ర అమ్మ ఆశలత పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు సెయింట్ పాల్స్ స్కూల్ లోని 50 మంది అనాథ పిల్లలకు అన్నదానం కార్యక్రమం చేయడం జరిగింది.

# పశువులకు గాలికుంటు వ్యాది నివారణకు టీకాలూ వేయించాలి

## సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి, ఉప సర్పంచ్ వెంకన్న

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చ్ 2026,**

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామం పశువులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారి డా. రాజశేఖర్ సూచించారు. శనివారం గంట్లకుంట గ్రామంలో ఉచిత టీకా కార్యక్రమం నిర్వహించి పశువులకు టీకాలు వేశారు. టీకా కార్యక్రమాన్ని ఉదయం 9 గంటలలోపు పూర్తి చేయాలని, టీకాలను 2 నుంచి 8 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఇగ్లూ బాక్సుల్లో భద్రపరచి తరలించాలని తెలిపారు. టీకాలు వేసేటప్పుడు పశు



వుల మెడ ప్రాంతంలో కండకు ఇవ్వాలని, ప్రతి పశువుకు వేర్వేరు సూదులు ఉపయోగించాలని, ప్రతి ఐదు పశువులకు ఒక కొత్త సిరంజి వాడాలని సూచించారు. ఏవైనా కారణాల వల్ల మిగిలిన పశువులకు తదుపరి రోజు టీకాలు పూర్తి చేయాలని తెలిపారు. మూడు నెలలలోపు దూడలకు, అలాగే గర్భధారణ చివరి మూడు నెలల్లో ఉన్న పశువులకు టీకాలు వేయరాదని, అనారోగ్యంతో ఉన్న పశువులకు టీకాలు ఇవ్వకూడదని వివరించారు. ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధి లక్షణాలపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపించి, నోటి నుంచి చొంగ కారటం, కాళ్ల గిట్టల మధ్య పుండ్లు రావడం, నాలుకపై బొబ్బలు, ఆకలి తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని, తీవ్రమైన పరిస్థితుల్లో మరణం సంభవించే అవకాశం ఉందని చెప్పారు. దీంతో పాడి రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అస్సాన్, గోపాలమిత్ర సూపర్వైజర్ అనిల్ రావు, గోపాలమిత్ర బండి శేఖర్ ,వెంకన్న, రైతులు కుమార్, మహేష్ తదితరు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే సంబరాలు

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి జిల్లా కేంద్రంలోని నారాయణ స్కూల్ లో ప్రీ ప్రైమరీ, ప్రైమరీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల నిర్వాహక బృందం విద్యార్థులకు నియామక పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఆ తర్వాత పాఠశాల ప్రిన్సిపాల్ బయందర్ మాట్లాడుతూ... ఈ సెలబ్రేషన్స్ విద్యార్థిని దశలో ఒక మైలురాయని, విద్యార్థుల లోపల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ రీనగుప్త, మాధురి, వైస్ ప్రిన్సిపల్ రవళి,షర్మిక, ఏవో శంకర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.